ప్రజాశక్తి
బుధవారం 16 అక్టోబర్ 2024
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



సంపూర్ణ అక్షరాస్యతతో అభివృద్ధి : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు

సంపూర్ణ అక్షరాస్యతతోనే అన్ని రంగాలలో అభివృద్ధి సాధ్యమని కలెక్టర్ ఆనంద్ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఉల్లాస్ కార్యక్రమానికి సంబంధించి జిల్లా స్థాయి అధికారులతో కలెక్టరేట్లోని తన చాంబర్లో మంగళవారం కన్వర్జెన్సీ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఉల్లాస్ కార్యక్రమం అమలుకు జిల్లాకు 19,178 మంది నిరక్షరాస్యులను అభ్యాసకులకు తీర్చిదిద్దడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. 15 సంవత్సరములు పైబడి ఉన్న నిరక్షరాస్యులు అలాగే గతంలో మధ్యలో బడి మానేసినటువంటి వారు ఈ కార్యక్రమం ద్వారా చదువు నేర్చుకోవచ్చన్నారు. పిడి డిఆర్డిఏ నాగరాజ కుమారి, పిడి ఐసిడిఎస్ హేనాసుజన్, జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి సదారావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అప్రమత్తం..

బంగాళా ఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం కారణంగా మంగళవారం జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. భారీ వర్షాలు కురుస్తాయన్న సమాచారంతో జిల్లా అధికారులు అప్రమత్తమయ్యారు. నేడు జిల్లాలో భారీ వర్షాలు పడే అవకాశం ఉండడంతో కలెక్టర్, ఎస్పీలు పలు ప్రాంతాల్లో పర్యటించారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. ఎలాంటి పరిస్థితులైనా ఎదుర్కొనేలా ఉండాలని అధికారులను ఆదేశించారు. నేడు జిల్లా వ్యాపితంగా విద్యా సంస్థలకు సెలవు ప్రకటించారు. రెండ్రోజుల నుంచి వర్షాలు పడుతూ ఉండటంతో ఓ వైపు ప్రజల్లో ఆనందం, మరోవైపు ఆందోళన కనిపిస్తుంది. ప్రజలు జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. నగరంలో జెసిబిలు ఏర్పాటు చేసి డ్రైనేజ్ క్లియర్ చేస్తున్నారు. ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా ఏర్పాట్లు చేస్తున్నారు.

- ◆నేడు భారీ, అతి భారీ వర్షాలు
- ◆నేడు విద్యా సంస్థలకు సెలవు
- ◆కంట్రోల్ రూమ్ ఏర్పాటు
- ◆మరో 72 గంటలు వర్షాలు
- ◆కలెక్టర్, ఎస్పి పర్యటన
- ◆10.9 మి.మి వర్షపాతం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

జిల్లాలో రెండ్రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తోన్న వర్షాలకు జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. కూలీలు, కార్మికులకు పనుల్లేవు. మత్స్యకారులు సముద్ర వేటకు వెళ్లలేదు. నగర ప్రజలు వర్షం డ్రైనేజీ నీటితో ఇబ్బందులు పడుతున్నారు. నేడు భారీ నుంచి అతి భారీ వర్షాలు పడుతాయని వాతావరణశాఖ హెచ్చరించింది. మంగళవారం రాత్రి నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం పడింది. కలెక్టర్ ఒ. ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్ నగరంలోని పొట్టేపాళెం కలుజు, వెంకటేశ్వరపురం పెన్నా పరివాహక ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సమస్యలు వస్తే వెంటనే కంట్రోల్ రూమ్లకు తెలియజేయాలని కలెక్టర్ ఒ.ఆనంద్ తెలిపారు. పెన్నా బ్రిడ్జికి పడిన గండిని ఎస్పి కృష్ణ కాంత్తో కలిసి కలెక్టర్ ఆనంద్ మంగళవారం పరిశీలించారు. నది ఒడ్డున నివసిస్తున్న ప్రజలతో మాట్లాడారు. భారీ వర్షాల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలన్నారు. సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని అధికారులు ఎవరైనా సూచిస్తే అని అడగాలని తెలియజేశారని వారు చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున మరో 72 గంటల పాటు అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాలో ప్రజలు అత్యవసరమైతే తప్ప బయట తిరగవద్దని సూచించారు. జిల్లాలో కోస్తా తీర ప్రాంతాలకు సంబంధించిన మండలాలకు చెందిన 42 గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశామన్నారు. సముద్రంలోకి వెళ్లిన మత్స్యకారులను తిరిగి తమ గ్రామాలకు రప్పించామన్నారు.

పొట్టేపాళెం కలుజు పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పి

పెన్నా నది కట్టలు పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పి

సముద్రంలో మత్స్యకారులు ఎవరూ లేరని చెప్పారు. మీడియా వారు కూడా తమకు తెలిసిన సమాచారాన్ని కంట్రోల్ రూమ్ కు తెలియజేయాలని సూచించారు. ఎస్పి కృష్ణకాంత్ మాట్లాడుతూ జిల్లాలో మరో రెండు రోజులు పాటు భారీ వర్షాలు కురుస్తాయని, జిల్లా ప్రజలందరూ కూడా భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భారీ వర్షాలు కురుస్తున్నందున వాగులు, వంకల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని, వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని తెలియజేశారు. భారీ వర్షాలను ఎదుర్కోవడానికి రెవెన్యూ సహకారంతో పోలీసు యంత్రాంగం సిద్ధంగా ఉన్నారన్నారు. పాత పెన్నా బ్రిడ్జి, బోడిగాని తోట వద్ద పడిన గండి, పొట్టేపాళెం కలుజును కలెక్టర్, ఎస్పి పరిశీలించారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా లోతట్టు ప్రాంతాల్లో ఉన్న సుమారు 100 కుటుంబాలను రెవెన్యూ, ఇతర శాఖల సమన్వయంతో సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అదేవిధంగా పెన్నా పరివాహక, తీర ప్రాంత ప్రజలను అధికారులు బట్టి అప్రమత్తంతో పాటు, తరలింపునకు సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. భారీ వర్షాలు, వరదల వలన ఏమైనా ఘటనలు తలెత్తినా, అత్యవసర పరిస్థితి వచ్చినా, సమస్యలకు గురైనా ప్రజలు, వెంటనే డయల్ – 112 లేదా పోలీసు కంట్రోల్ రూమ్ వాట్సాప్ నంబర్ 9392903413కు కలెక్టరేట్ లో ఏర్పాటు చేయబడిన కంట్రోల్ రూమ్ వాట్స్ యాప్ నంబర్ 9440796370నకు సమాచారం తెలపాలని ఎస్పి సూచించారు.

అబ్దుల్ కలాంకు నివాళి

ప్రజాశక్తి-కందుకూరు : మాజీ రాష్ట్రపతి దివంగత ఎపిజె అబ్దుల్ కలాం 94 వ జయంతిని కందుకూరు నియోజ కవర్గ టిడిపి కార్యాలయంలో మంగళవారం నిర్వహిం చారు. ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొనిఅబ్దుల్ కలాం చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. రాష్ట్ర ముస్లిం మైనార్టీ అధికార ప్రతినిధి షేక్ రఫీ, పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు షేక్ సలాం, షేక్ ఖలీల్, షేక్ గౌస్ బాషా, షేక్ నజీర్, షేక్ మాభాష, రెహమాన్, రూబీ, మున్నా, ఆరిఫ్ ఉన్నారు.

కార్యకర్తలతో 'బుర్రా' భేటి

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు నియెజకవర్గం వైసిపి ఇన్ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ మంగళవారం వైసిపి కార్యాలయంలో వివిధ మండలాల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలతో భేటీ అయ్యారు. నియోజ కవర్గంలోని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తాజా పరిణామాలపై ఆరా తీశారు.

ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్

నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-నెల్లూరు :ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ జిల్లా కార్యవర్గంలో ఏర్పడిన ఖాళీ పోస్టులఎ మంగళవారం ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం జిల్లా అధ్యక్షులు ఎం. పెంచలరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ ఎన్నికలకు పరిశీల కులుగా రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కిలారు జగదీశ్వర రావు వ్యవహరించారు. సభ్యులందరు ఏకగ్రీవంగా జిల్లా కార్యదర్శిగా ఇరిగేషన్ శాఖకు చెందిన గాదిరాజు రామకష్ణ, వైద్య ఆరోగ్యశాఖకు చెందిన వి.ఎం.వి .ప్రసాద రెడ్డిని జిల్లా కోశాధికారిగా ,జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా జిల్లా పరిషత్ శాఖకు చెందిన లక్కాకుల పెంచలయ్య, జిల్లా ఉపాధ్యక్షులుగా ట్రెజరీ శాఖకు చెందిన పీ. కిరణ్ కుమార్,వైద్య ఆరోగ్య శాఖకు చెందిన పులి సతీష్ బాబు, సంయుక్త కార్యదర్శిగా ఇరిగేషన్ శాఖ నుంచి ఏ వీ కష్ణ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారుపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా సహాధ్యక్షులు ఆంజనేయ వర్మ, ఉపాధ్యక్షులు కరుణమ్మ, మధు ,కష్ణంరాజు ,శ్రీధర్,జిల్లా సంయుక్త కార్యదర్శులు గిరి, విజయ కుమార్,రాజేంద్ర ప్రసాద్,సువర్ణ జిల్లా మహిళా విభాగం చైర్పర్సన్ చిన్నమ్మ,స్వర్ణలత ఉన్నారు.

ఎపి ఎన్‌జిఒస్ నూతన కార్యవర్గం

అధికారుల నిర్లక్ష్యంతో

వర్షపు నీరు సముద్రం పాలు

చెరువులకు చేరని జలం

ప్రజాశక్తి-కందుకూరు : జలవనురుల శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల వర్షపు నీరు వృథాగా సముద్రం పాలైంది. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వారం రోజుల కిందటే వాతావరణ శాఖ ప్రకటించింది. అలాంటి సందర్భంలో సాగునీటి చెరువులకు నీరు వచ్చే వనరులను జల వనరుల శాఖ అధికారులు ముందుగానే సిద్ధం చేసుకుని ఉండాలి.జలవనుల శాఖ కందుకూరు సెక్షన్ అధికారి సీతారామయ్య ఈ విషయం పట్టించుకోలేదు. దీంతో ఉలవపాడు మండలంలోని కరేడు చెరువుకు వెళ్లాల్సిన నీరు వధాగా సముద్రానికి వెళ్లింది. కరేడు చెరువుతోపాటు ఉలవపాడు మండలంలోని చాకిచెర్ల, పెద్దపెట్టపాలెం చెరువులకు నీరు సరఫరా చేసేదానికి భీమవరం సమీపంలో మన్నేరుపై ఆనకట్ట ఉంది. మన్నేరుకు నీరు రాకపోయినప్పటికి భీమవరం పొలాల్లో సోమవారం తెల్లవారుజాము నుంచి మంగళవారం మధ్యాహ్నం 125 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. భీమవరం పొలాల్లో కురిసిన వర్షంలో అత్యధిక శాతం నీరు ఆనకట్ట సప్లై ఛానల్ ద్వారా కరేడు చెరువుకి చేరుతుంది. కరేడు సప్లై ఛానల్ పై ఉలవపాడు సమీపంలో చిల్లా కాలవ ఔట్లెట్ ఉంది. అవుట్ లెట్ వద్ద కరేడు చెరువుకు వెళ్లే గేట్లు బిగించి ఉన్నాయి. దాంతో సప్లై ఛానల్ లోకి వచ్చిన వర్షపు నీరంతా మంగళవారం సాయంత్రం వరకు వధాగా చిల్లా కాలవకు అక్కడ నుంచి సముద్రానికి వెళ్ళిపోయింది. జలవనరుల శాఖ అధికారులు మంగళవారం మేలుకొని అవ్పుట్లెట్ వద్ద ఉన్న చెరువు గేట్లను నాలుగు గంటల తరువాత ఎత్తారు. అప్పటికే వర్షాలు దాదాపుగా నిలిచిపోవడంతో కరేడు చెరువుకు పెద్దగా నీరు వెళ్లలేదు.ఉలవపాడు మండలంలోని చాగొల్లు చెరువుకు కూడా మంగళవారం ఉదయం వరకు నీరు వెళ్లలేదు. కష్ణాపురం సమీపంలో ఎలికేరుపై ఆనకట్ట ఉంది. ఆనకట్ట వద్ద చాగోళ్ల చెరువుకు వెళ్లే సప్లై ఛానల్ గేట్లు మూసి ఉన్నాయి. సప్లై ఛానల్ కు వెళ్లే గేట్లు మూసి ఉండటంతో ఎలికారుకు వచ్చిన వర్షపు నీరంతా పెద్దపెట్టపాలెం కొత్త చెరువుకు అక్కడ నుంచి సముద్రానికి వెళ్ళిపోయింది. అధికారులు మంగళవారం మధ్యాహ్నానికి మేలుకొని సమాచారం ఇవ్వడంతో చాగోలు రైతులు మంగళవారం సప్లై ఛానల్ గేట్లు ఎత్తుకున్నారు. ఉలవపాడు మండలంలో ఎక్కడ జలవనరుల శాఖకు సాగునీటిని నియంత్రించే లస్కర్లు లేరు. ఇలాంటి సమయాల్లో అధికారులు ముందుగానే మేల్కొని రైతులకు గేట్లు ఎత్తుకోవడానికి సమాచారం ఇవ్వాలి లేదా తామే సొంతంగా ఏర్పాట్లు చేయాలి. జల వనరుల శాఖ కందుకూరు సెక్షన్ అధికారి సీతారామయ్య మంగళవారం వరకు ఈ విషయం పట్టించుకోకపోవడంతో నీరు వధాగా పోయింది. ఈ విషయమై ప్రజాశక్తి ఫోన్లో సీతారామయ్యను వివరణ కోరగా మంగళవారం గేట్లు ఎతించామన్నారు. భారీ వర్షాల హెచ్చరిక నేపథ్యంలో ముందుగానే గేట్లు ఎత్తాలి కదా అని అడిగితే ఆయన సూటిగా సమాధానం చెప్పలేదు. తాను మీటింగులో ఉన్నానని ఫోను పెట్టివేశారు.

టిడిపి నేతలు అన్నింటా సిండికేటు : కాకాణి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :టిడిపి నేతలు మద్యం, విద్య, వైద్యం, ఇసుక, కేబుల్ టివిల నిర్వహణ అన్ని విషయాల్లో సిండికేట్లుగా మారారని వైసిపి జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి విమర్శించారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల జరిగిన మద్యం టెండర్లలో టిడిపి నేతలే దక్కించుకు న్నారన్నారు. చంద్రబాబునాయుడు ముందస్తు ప్రణాళిక ప్రకారమే టెండర్లు జరిగాయని, అందుకే 90 శాతం ఆపార్టీ నేతలకు షాపులు దక్కాయని తెలిపారు. గతంలో మద్యంషాపులపై అనేక రకాల విమర్శలు చేసిన చంద్రబాబునాయుడు ఇప్పుడు ఏం చేశారన్నారు. గత ప్రభు త్వంలో దుకాణాలు ప్రభుత్వం నడిపిందని, ఆదాయం ప్రభుత్వానికి వచ్చిందన్నారు. ఇప్పుడు ప్రయివేటు వ్యక్తులకు కట్టబెట్టి ఆదాయం పంచుకుం టున్నారన్నారు. ప్రజలకు ఉపయోగం ఏమీ లేదన్నారు. మద్యం షాపులు దక్కించు కున్నవారికి కిక్ వచ్చిందని, ప్రజల జేబులకు చిల్లు పడుతుందన్నారు. చంద్రబా బునాయుడుకు దోచు కోవడం, దాచుకోవడం అలవాటేనని విమర్శించారు. వంద రోజులు గడిచినా ఏ ఒక్క హామీని పూర్తి చేయలేదన్నారు. ప్రజలకు ఈ ప్రభుత్వంపై నమ్మకం పోతుందన్నారు.

మాట్లాడుతున్న మంత్రి కాకాణి

గిరిజనులకు ఆహార పొట్లాలు అందజేత

ప్రజాశక్తి - లింగసముద్రం : ఎర్రరెడ్డిపాలెం ఎస్‌టి కాలనీ లోని 43 కుటుంబాలకు యర్రారెడ్డిపాలెం గ్రామ పంచాయతీ టిడిపి నాయకులు రాజవరపు మాలకొండయ్య,ఉట్లపల్లి పెద్ద మాధవ బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. కట్టా శ్రీనివాసులు, ఎంపిడిఒ ఎల్ లక్ష్మీనారాయణ, పంచాయితీ కార్యదర్శి షేక్ గౌస్,గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.తిమ్మారెడ్డి పాలెంపం చాయతీలోని ఎస్టీ కాలనీలో ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరావు సూచన మేరకు తుపాన్ ప్రభావితం వల్ల గత రెండు రోజుల నుంచి వర్షాలు కురుస్తున్న కారణంగా ఎస్‌టి కాలనీలో అన్నం వండుకొనేందుకు వసతి లేకపోవడం వల్ల మంగళవారం అధికారుల చేత ఆహార పొట్లాలు అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి షేక్ గౌస్,సర్వేరు టిడిపి నాయకులు నీలం బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు

ఆహార పొట్లాలు అందజేస్తున్న ఎంపిడిఒ, టిడిపి నాయకులు

కొండసముద్రం అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - వలేటివారిపాలెం : మండలంలోని కొండసముద్రం గ్రామ సమగ్రాభివద్ధికి కషి చేయాలని టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు ఘట్టమనేని సుబ్బారావు తదితరులు విజ్ఞప్తి చేశారు. మంగళవారం వలేటివారిపాలెంలో కొండసముద్రం గ్రామ టిడిపి నాయకులు పలువురు మండల స్థాయి అధికారులు కలిసి గ్రామంలో నెలకొన్న పలు సమస్యలు, పరిష్కార మార్గాలను అధికారులకు వివరించారు. ఎంపిడిఒ కె నాగేంద్ర దేవ్, ఎస్ఐ మరిడి నాయుడు, తహశీల్దార్ షేక్ అబ్దుల్ రహీమ్ తో పాటు పలువురు అధికారులను వారు మర్యాదపూర్వకంగా కలిశారు. కొండసముద్రం నాయకుల సమస్యలపై అధికారులు సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. కొండసముద్రం గ్రామ టిడిపి నాయకులు ఘట్టమనేని మాధవరావు, నలమోతు రాంబాబు, మన్నం చిరంజీవి, ఉన్నం సురేష్ బాబు, గుర్రం నాగార్జున ఉన్నారు.

ఎంపిడిఒ నాగేంద్రదేవ్‌కు అభినందనలు తెలుపుతున్న టిడిపి నాయకులు

రూ. 3 కోట్లతో అభివృద్ధి పనులు

ప్రజాశక్తి - వలేటివారిపాలెం : మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో అధ్వానంగా ఉన్న అంతర్గత రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ 3 కోట్ల నిధులు కేటాయించినట్లు పంచాయతీరాజ్ ఎఈఈ ఎస్ శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని అయ్యవారిపల్లె గ్రామంలో బిసి కాలనీ నుంచి ఎస్‌సి కాలనీకి అనుసంధానంగా రూ 9 లక్షల నిధులతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణానికి టిడిపి నాయకులు కూడల భాస్కరరావు, తదితరులు భూమి పూజ చేశారు. 'ఉపాధి' నిధులతో గ్రామాలలో చేపట్టనున్న నిధుల వివరాలను ఆయన వెల్లడించారు. అయ్యవారిపల్లె టిడిపి నాయకులు యల్లంపల్లి సుబ్బారావు, మంచాల మల్లికార్జున, గోగుల వేణు, చిన్న వీరయ్య, కె చెన్నకేశవులు, రఘు, కె రాముడు ఉన్నారు.

శంకుస్థాపన చేస్తున్న టిడిపి నాయకులు

వర్షపునీరు బయటకు..

ప్రజాశక్తి-కందుకూరు : మండలంలోని మాచవరం గ్రామంలోని ఎస్సీ కాలనీలో గత కొన్నేళ్లుగా వర్షాకాలం లో ఇళ్లల్లోకి నీరు చేరి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. గత ప్రభుత్వంలో ఎన్ని సార్లు అర్జీలు రూపంలో విన్నవించుకున్న పట్టించుకోలేదని ఎస్‌సి కాలనీ వాసులు తెలిపారు.స్థానిక నాయకుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు వెంటనే పంచాయతీ అధికారులకు వర్షపు నీరు బయటకు పోయే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.. పంచాయతీ అధికారులు జెసిబి ద్వారా ప్రత్యేక కాలువ తీసి నీరు బయటకు పోయే విధంగా చర్యలు తీసుకున్నారు మాచవరం ఎస్సీ కాలనీవాసులు ఇంటూరి నాగేశ్వరరావుకి ధన్యవాదాలు తెలిపారు.

కాలువ ద్వారా వర్షం నీటిని బయటకి పంపుతున్న దృశ్యం

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్

తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన

ప్రజాశక్తి-నెల్లూరు తుపాన్ నేపథ్యంలో జిల్లాలో మరో 48 గంటల పాటు ప్రజలు, అధికార యంత్రాంగం ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో కలెక్టర్ మీడియాతో మాట్లాడారు. జిల్లాలో గడచిన 24 గంటల్లో 80 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదైందన్నారు. జిల్లాలో 11 మండలాల్లో 100 మిల్లీమీటర్లు పైగా వర్షపాతం నమోదైందన్నారు. జిల్లాలో ప్రజలందరూ కూడా మరో 48 నుంచి 72 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలన్నారు. .తుఫాను హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు సహాయం కొరకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. జిల్లాలో సోమశిల జలాశయం 78 టిఎంసిల సామర్థ్యం ఉందని ,ప్రస్తుతం 52 టిఎంసిల నీరు ఉందన్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల వల్ల ఎలాంటి ఇబ్బంది లేదని ఆయన తెలిపారు.

ముందస్తు సహాయ కార్యక్రమాలు పరిశీలన

దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ , ఉమ్మడి నెల్లూరు జిల్లా సైక్లోన్ నోడల్ ఆఫీసర్ కె.ఆదిశేషయ్య మంగళవారం గూడూరు డివిజన్లో తుఫాన్ ముందస్తు చర్యలు,సహాయ కార్యక్రమాలను పరిశీలించారు.

పోలీస్ యంత్రాంగం సన్నద్ధం

రానున్న భారీ వర్షాలు, వరద ముప్పును ఎదుర్కొనేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం సన్నద్ధంగా ఉందని ఎస్పి జి.కృష్ణకాంత్ పేర్కొన్నారు. జిల్లాలో రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాల వల్ల పొంగి పొర్లుతున్న వాగులు, వంకల వద్ద పోలీసు సిబ్బంది సహాయంతో ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా బారికేడ్లు ఏర్పాట్లు చేశామన్నారు.

350 కుటుంబాలు సురక్షిత ప్రాంతాలకు తరలింపు

ఉలవపాడు పరిధిలోని లోతట్టు ప్రాంతాలలో ఉన్న 350 కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించిన అధికారులను జోరు వర్షంలో కూడా ట్రాఫిక్ విధులు నిర్వహించిన కానిస్టేబుల్ జి, అనిల్ ను ఎస్పి అభినందించారు. రానున్న 24 గంటలు ప్రజలకు ఎటువంటి విపత్కర పరిస్థిత ఎదురైనా వెంటనే డయల్ – 112 లేదా పోలీసు కంట్రోల్ రూమ్ వాట్సాప్ నంబర్ 9392903413, కంట్రోల్ రూమ్ వాట్స్ యాప్ నంబర్ 9440796370 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

పెన్నా పాత బ్రిడ్జి సమీపంలో పరిశీలన

పాత పెన్నా బ్రిడ్జికి సమీపంలో నూతనంగా బ్రిడ్జి నిర్మాణం కోసం బోడిగాని తోట సమీపంలో తీసిన గుంటల వద్ద పడిన గండి ప్రాంతాన్ని, పొట్టేపాలెం కలుజు ప్రాంతాలను ఎస్‌పితో కలిసి కలెక్టర్ ఒ ఆనంద్ పరిశీలించారు. ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా ఇసుక బస్తాలతో గండి పడ్డ ప్రాంతం వద్ద భద్రతా చర్యలు తీసుకున్నారు. బోడిగాని తోట వద్ద పడిన గండి పరిశీలించి ఆర్ అండ్‌బి, ఎన్‌హెచ్ డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజినీర్, కాంట్రాక్టర్ లకు తగు సూచనలు చేశారు. అనంతరం అక్కడ ఉన్న బోడిగాని తోట కుటుంబాలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.

మీడియాతో మాట్లాడుతున్న కలెక్టర్, ఎస్పి

కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తున్న కేంద్రం : సిపిఎం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పేర్కొన్నారు. మండలంలోని నరుకూరు సెంటర్లోని వాణి మహల్‌లో సీతారాం ఏచూరి ప్రాంగణంలో మంగళవారం సిపిఎం మండల మహాసభ జరిగింది. సిపిఎం నరుకూరు శాఖ కార్యదర్శి, సిఐటియు మండల కార్యదర్శి మారూబోయిన రాజా అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మూలం రమేష్, సిపిఎం జిల్లా కార్యవర్గ స భ్యులు ఎం.మోహన్ రావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ట్రూ ఆఫ్ ఛార్జీల పేరుతో కరెంటు చార్జీలుపెంచే ప్రతిపాదనలను విరమించు కోవాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ధరలను అదుపు చేయడంలో విఫలమైందని విమర్శించారు. అంతేకాక ప్రయివేటీకరణ విధానాలను అవలంభిస్తున్నదన్ తెలిపారు. రాష్ట్రంలో కూడా బిజెపి, జనసేన, టిడిపి సంకీర్ణ కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను విస్మ రించి ప్రజలపై భారాలు వేసేందుకు పూనుకుంటున్నదని దుయ్యబట్టారు. ఉచిత ఇసుక ఆచరణలో అమలు కావడం లేదన్నారు. అంతేకాకుండా మద్యం ఏరులై పా రించేందుకు పూనుకుంటోందన్నారు. ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు ఆడప డుచుల అకౌంట్లో డబ్బు, ఉచిత బస్సు సౌకర్యంలాంటి సంక్షేమ పథకాలను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మోహన్ రావు మహాసభ లో ముగింపు ఉపన్యాసం చేశారు. తోటపల్లి గూడూరు, వరిగొండ భూముల సమస్యపై పోరాడాలని, అన్ని శాఖ ల పరిధిలో ప్రజా సంఘాల సభ్యత్వం, నిధి వసూళు ,, స్థానిక సమస్యలపై కృషి చేయడం ద్వారా నిర్మాణాన్ని పటిష్టపరుచుకోవాలని విజ్ఞప్తి చేశారు. డిసెంబర్ 7,8 తేదీలలో ఇందుకూరుపేటలో జరుగు జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

సిపిఎం మండల కార్యదర్శిగా లక్ష్మయ్య

అనంతరం 9 మందితో మండల కమిటీ ఎన్నికైంది. సిపిఎం మండల కార్యదర్శిగా ఈపూరు లక్ష్మయ్య ఎన్నికయ్యారు. బం డి శౌరి, పచ్చ మధు, మారుబోయిన రాజా, ఉండ్రాళ్ళ శీ నయ్య. మోచర్ల రాధయ్య, ఇనమాల కొండయ్య, మారు బోయిన వెంకట శేషయ్య, కమిటీ సభ్యులుగా, వేగూరు వెంకయ్య, గంధం వెంకటేశ్వర్లు ఆహ్వాని తులుగా ఎన్నికయ్యారు. కాల్తిరెడ్డి రవణమ్మ, తదితరులు పాల్గొన్నారు. తొలుత సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

ఈపూరు లక్ష్మయ్య

పల్లె పండుగ -పంచాయతీ వారోత్సవాలు

ప్రజాశక్తి-గుడ్లూరు

మండలంలో రెండో రోజు పల్లె పండుగ కార్యక్రమంలో అధికారులు కూటమి నేతలతో కలిసి ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు మంగళవారం గుడ్లూరు మండలంలో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కింద దారకానిపాడు గ్రామంలో రూ. 11 లక్షలతో నూతన సీసీ రోడ్లు, దప్పలంపాడు గ్రామంలో రూ. 10 లక్షల నిధులతో నూతన సిసి రోడ్ల నిర్మాణానికి ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు ఎంఎల్ఎ ఇంటూరి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పండగ వాతావరణంలో పల్లె పండుగ కార్యక్రమం ఎంతో ఘనంగా జరుగుతుం దన్నారు. జిల్లా డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. గంగాభవాని, మండల టిడిపి అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, పంచాయతీరాజ్ డిఇ వెంకటేశ్వరరావు, మండల ఎమ్మార్వో స్వర్ణలత, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు పైడి ప్రసాద్, కాకుమాని కోటేశ్వరరావు గుత్తా మాలకొండయ్య, సోమినేని హరినాథ్, ఉమ్మనేని సుబ్బారావు, చిత్తారి మల్లికార్జున, పువ్వాడి వేణుగోపాల్ పాల్గొన్నారు.

చేతుల పరిశుభ్రతతో వ్యాధులు దూరం

ప్రజాశక్తి-నెల్లూరు :నారాయణ హాస్పిటల్ లో "గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే"పై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. నారాయణ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టరు బి. హరిప్రసాద్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డేని అంతర్జాతీయంగా అక్టోబర్ 15వ తేదిన జరుపుకుంటారన్నారు. చేతులను పరిశు భ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధులను దూరం చేయవచ్చన్నారు. నారాయణ హాస్పిటల్ అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టరు ఆర్, హరీష్ మాట్లాడారు..డిప్యూటి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టరు అరుణ్కాంత్, అసిస్టెంట్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టరు సతీష్, చీఫ్ ఇన్ఫెక్షన్ కంట్రోల్ ఆఫీసర్ డాక్టరు లావణ్య, ఆపరేషన్స్ హెడ్ రామారావు, ఏజీఎం శేఖర్ రెడ్డి, నర్సింగ్ సూపరింటెండెంట్ శ్రీవాణి, డిప్యూటి నర్సింగ్ సూపరింటెండెంట్ కె. కాంత, కె. మాధవీలత, అసిస్టెంట్ నర్సింగ్ సూపరింటెండెంట్ దివ్య ఎమ్. ఎస్. లోకేశ్వరి పాల్గొన్నారు.

'మెడికవర్'లో వెన్నెముక సమస్యలపై అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు :నగరంలోని మెడికవర్ ఆస్పత్రిలో ప్రపంచ వెన్నెముక దినోత్సవాన్ని పురస్కరిం చుకొని రోగులకు డాక్టర్లు మంగళవారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. మెడికవర్ న్యూరోసర్జిన్ డాక్టరు దినేష్ గంగపట్నం మాట్లాడుతూ ప్రతి ఏడాది అక్టోబర్ 16న వెన్నెముక ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యతను వివరించడంలో భాగంగా వెన్నెముక ఆరోగ్యం యొక్క తీవ్రతను అర్థం చేసుకోవడానికి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.

రూ. 10 నాణేలు చెల్లుబాటు

నెల్లూరు :రూ.10 నాణేలు చట్టపరంగా చెల్లుబాటు అవుతాయని, ఈ విషయంపై ప్రజలందరూ అవగాహనతో వ్యవహరించాలని తిరుపతి కెనరా బ్యాంక్ సర్కిల్ ఆఫీస్ నుంచి డిప్యూటీ జనరల్ మేనేజర్ జి ఎన్ మూర్తి తెలిపారు . ఈ మేరకు కెనరా బ్యాంక్ నెల్లూరు రీజియన్ ఆఫీస్ నందు మంగళవారం పది రూపాయల నాణేల గురించి ప్రజలకు అవగాహన కల్పించి వీటి యొక్క వినియోగం ఆర్బిఐ ఆదేశాల ప్రకారం ఈ యొక్క పది రూపాయల నాణేలు చెల్లుబాటు అవుతాయని తెలిపారు. కెనరా బ్యాంక్ నెల్లూరు ప్రాంతీయ కార్యాలయం వద్ద మొబైల్ కరెన్సీ వ్యాన్ ను ప్రారంభించారు.నెల్లూరు ప్రాంతీయ కార్యాలయ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఏ నాగరాజు ప్రజలకు అవగాహన కల్పించారు. అసిస్టెంట్ జనరల్ మేనేజర్ నాగరాజు , డివిజనల్ మేనేజర్ ఎస్ మనిశేఖర్‌పాల్గొన్నారు..

పునరావాస కేంద్రాల్లో సౌకర్యాలు

నెల్లూరు భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలు ఇబ్బంది పడకుండా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో 13 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి, బాధిత ప్రజలకు అన్ని సదుపాయాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని నగరపాల సంస్థ కమిషనర్ సూర్య తేజ తెలిపారు. నగర పాలక సంస్థ అన్ని విభాగాల అధికారులతో మంగళవారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి ఆయన మాట్లాడారు.

రోడ్లు జలమయం..

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు డివిజన్లో మంగళవారం మధ్యాహ్నం నుంచి వర్షం నలిచి పోయింది. అల్పపీడన ప్రభావంతో సోమవారం వేకోజాము నుంచి మంగళవారం మధ్యాహ్నం వరకు వర్షాలకు కురిశాయి. లింగసముద్రం మండలంలో 87.0 మిల్లీమీటర్లు,వలేటిటివారిపాలెం మండలంలో 77.4 మిల్లీమీటర్లు, కందుకూరు మండలంలో 121.2 మిల్లీమీటర్లు, గుడ్లూరు మండలంలో 97.4 మిలీ మీటర్లు ,వరికుంటపాడు మండలంలో 49.8 మిలీ మీటర్లు, కొండాపురంలో 65.8 మిల్లీమీటర్ల ,ఉలవపాడు మండలంలో 113.8 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. వర్షాలు నిలిచిపోవడంతో రాళ్లపాడు రిజర్వాయర్‌కు నీరు రావడం కూడా దాదాపు నిలిచిపోయింది. సోమవారం తెల్లవారుజాము నుంచి మంగళవారం మధ్యాహ్నం వరకు కురిసిన భారీ వర్షాల కారణంగా అనేక రోడ్లు జలమయ మయ్యాయి. పట్టణంలోని రోడ్లన్నీ జలమయం కావడంతో ప్రజా జీవనానికి అసౌకర్యం కలిగింది. కందుకూరు మండలం మాచవరం ఎస్టీ కాలనీలో నివసిస్తున్న పేదల ఇళ్లలోకి వర్షం నీరు చేరింది. వర్షం నీటిని అధికారులు బయటికి పంపించారు.

కందుకూరులో చెరువును తలిపిస్తున్నరోడ్డు

చెరువు కట్టలు పదిలం..

ప్రజాశక్తి-దగదర్తి

దగదర్తి మండలంలోని చెరువు కట్టలు ప్రస్తుతానికి పదిలంగానే ఉన్నాయని కెఆర్ సెక్షన్ ఎఇ ప్రసాద్, ఎఇ విజయ్‌కుమార్ తెలిపారు. కె ఆర్ సెక్షన్ ఎఇ ప్రసాద్ మాట్లాడుతూ తన పరిధిలో దగదర్తి మండలంలోని వర్షాధారపు చెరువులు ఎనిమిది వివిధ కాలువల ద్వారా నీటిపారుదల కలిగి ఉన్న చెరువులు 10 పంచాయతీరాజ్ చెరువులు నాలుగు ఉన్నాయన్నారు. ఇటీవల వరకు వర్షాలు లేకపోవడంతో చెరువులు పూర్తిగా ఎండిపోయి ఉన్నాయని, పశువుల నీటి కోసం పది రోజుల క్రితం వివిధ కాలువల ద్వారా లీకేజ్ నీటిని వదిలామని ప్రస్తుతం ప్రమాదకర స్థితిలో ఏ చెరువులూ లేవన్నారు. చెరువు కట్టలు బలహీనంగా ఉండి ప్రమాదకరంలో ఉన్న చెరువులు ప్రస్తుతానికి లేవని కొన్ని బలహీనంగా ఉన్న చెరువులకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపి ఉన్నామన్నారు. ఎఇ విజయ కుమార్ మాట్లాడుతూ తన పరిధిలో 17 చెరువులు ఉన్నాయని, ప్రమాదకర స్థాయిలో నీటిమట్టం ఉన్న చెరువులేవీ లేవని ఇప్పటివరకు కురిసిన వర్షాలకు చెరువులలో 20 శాతం నీరు మాత్రమే చేరిందన్నారు. తన పరిధిలో ఉన్న 17 చెరువుల కట్టలు బలంగా ఉండి ప్రమాదకర పరిస్థితులలో ఏం లేవన్నారు. కొత్తూరు చెరువు పెద్ద చెరువు, ఐతం పాడుచెరువు, అనంతపురం చెరువు మరో రెండు చెరువుల స్లూయిస్‌లు దెబ్బతిని ఉన్నాయని వచ్చిన వర్షపు నీరు వెళ్లిపోకుండా తగు జాగ్రత్త చర్యలు చేపట్టి ఉన్నామన్నారు. దెబ్బతిన్న స్లూయిస్‌ల మరమ్మతుల కోసం ప్రతిపాదనలో సిద్ధం చేసి అధికారులకు పంపి ఉన్నామని నిధులు మంజూరయితే మరమ్మతు పనులను చేయించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-కావలి

స్థానిక పాతూరు అక్కమ్మ బావిలో అనుమానాస్పద స్థితిలో మంగళవారం వ్యక్తి (35)మృతదేహం తేలియాడుతూ కన్పించింది. వ్యక్తి శరీరం మీద రక్త గాయాలున్నట్లు స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కాగా మృతుడు వెంగయ్యగారిపాలెం గ్రామ నివాసి కొరా శ్రీకాంత్‌గా ఒకటో పట్టణ పోలీసులు గుర్తించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

17న వాల్మీకి జయంతి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

నెల్లూరులోని కలెక్టర్ ఆఫీస్ వద్ద తిక్కన భవన్‌లో 17వ తేదీన వాల్మీకి జయంతి నిర్వహిస్తున్నట్లు వాల్మీకి బోయ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లబోతుల వెంకటేశ్వర్లు ప్రకటన ద్వారా తెలియ జేశారు. జిల్లాలోని రాజకీయ ప్రతినిధులు, ప్రముఖులు, వాల్మీకి బంధువులకు అన్ని కుల సంఘాల నాయకులకు అందరు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. వాల్మీకి బోయ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నల్లబోతుల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు ఎం.వెంకటేశ్వర్లు, వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి బిసి కోటయ్య, శివరామయ్య, వెంకటసుబ్బయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఎన్.వెంకటేశ్వర్లు, జిల్లాలోని అన్ని మండలాల కమిటీ సభ్యులు పాల్గొంటారన్నారు.

డిఎస్‌పికి పురస్కారం అందజేస్తున్న రెడ్‌క్రాస్ సిబ్బంది

డిఎస్‌పి శ్రీధర్‌కు పురస్కారం అందజేత

ప్రజాశక్తి-కావలి

కావలి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ శ్రీధర్‌కు జిల్లా స్థాయి జాతీయ రక్తదాన దినోత్సవ పురస్కారాన్ని కావలి రెడ్‌క్రాస్ ప్రతినిధులు మంగళవారం అందజేశారు. జాతీయ రక్తదాన దినోత్సవాల సందర్భంగా ఇటీవల జిల్లాస్థాయిలో అత్యధికంగా రక్తదాతలను సమీకరించిన మోటివేటర్లకు పురస్కారాలను అందజేశారు. గత పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవాల సందర్భంగా అత్యధిక సంఖ్యతో రక్తదాన శిబిరం నిర్వహించిన కావలి సబ్ డివిజనల్ పోలీస్ వారు పురస్కారానికి ఎంపికయ్యారు. కానీ కావలి డిఎస్‌పి శ్రీధర్ తిరుమల బ్రహ్మోత్సవాల ప్రత్యేక విధులలో భాగంగా అందుబాటులో లేనందున ఆ కార్యక్రమానికి రాలేక పోయారు. తిరిగి కావలికి వచ్చిన కావలి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ శ్రీధర్‌కు కావలి రెడ్‌క్రాస్ ప్రతినిధులు జిల్లా శాఖ తరపున ఈ పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ తాను రాయలసీమలో పనిచేసే సమయంలో రక్తదాతలతో, రక్తదాన ఉద్యమంతో ఉన్న అనుబంధాన్ని వివరించారు. కావలి రెడ్‌క్రాస్ రక్తకేంద్రం వరుసగా 7 సంవత్సరాలు రాష్ట్ర స్థాయిలో, రక్తదాతల సమీకరణంలో ప్రధమ స్థానం సాధించడంపై అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ ప్రతినిధులు డి.రవిప్రకాష్, కె.హరినారప రెడ్డి, బిఎస్ ప్రసాద్, యూత్ రెడ్‌క్రాస్ కోఆర్డినేటర్ పి వి సాయితేజ, జూనియర్ రెడ్‌క్రాస్ కోఆర్డినేటర్ పి సాయి కుమార్, ఎమర్జెన్సీ వింగ్ సభ్యులు న్యాయవాది బెజవాడ అభిసాగర్, డాకారపు పుష్యమిత్ర, రెడ్‌క్రాస్ సిబ్బంది మధుసూదన్ రెడ్డి, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

రూ.5వేలు ఆర్థికసాయం

ప్రజాశక్తి-కావలి

రాష్ట్ర జనసేన పార్టీ టిడ్కో చైర్మన్, నెల్లూరు జిల్లా పర్యవేక్షకులు వేములపాటి అజయ్‌కుమార్ ఆదేశాల మేరకు పట్టణంలోని బాలకృష్ణ రెడ్డి నగర్‌లో నివాసముంటున్న జనసేన పార్టీ వీర మహిళ కోసూరి జ్యోతి పూరిల్లు, తుపాను ప్రభావంతో వర్షాల కారణంగా ఆమె ఇంటిలోకి నీళ్లు వచ్చి, తన పిల్లలు ఆమె అమ్మ, పెద్దావిడ కూడా ఆ నీటిలోనే రాత్రంతా ఉండాల్సి వచ్చింది. ఆ పూరిల్లు కూడా ఉరుస్తుండటంతో చాలా ఇబ్బందులు పడ్డారు. అందువల్ల జనసేన జిల్లా కార్యదర్శి సమ్మను వెంకట సుబ్బయ్య ఆ మహిళకు రూ.5వేలు ఆర్థికసాయం చేశారు. కార్యక్రమంలో పదహారో వార్డు ఇన్‌ఛార్జి షేక్ జిలాని, కావున ఎవరైనా జన సైనికులు, వీర మహిళలు ఆర్థిక సహాయం చేయదలచు కున్నవారు ఫోన్ నెంబర్ 8096363397కు ఫోన్ చేసి, సహాయం చేయాలని వెంకట సుబ్బయ్య కోరారు.

వస్తు సామగ్రి అందజేత

ప్రజాశక్తి-అనంతసాగరం

మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రానికి మంగళవారం మరుగుదొడ్లుకు సంబంధించిన వస్తు సామాగ్రి వచ్చినట్లు ఎంఇఒ-2 కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్ల సామాగ్రి రెండు నెలలకు సరిపడా వచ్చినట్లు ఆయన తెలిపారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరుగుదొడ్ల సామాగ్రి తీసుకుని వెళ్లాలని ఆయన తెలిపారు.

హుండీ ఆదాయం లెక్కింపు

ప్రజాశక్తి-సంగం

సంగంలోని శ్రీ కామాక్షి దేవి సమేతా సంగమేశ్వర స్వామి ఆలయంలో దేవాదాయ శాఖ అధికారులు ఆలయ హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని చేపట్టారు. ఆరు నెలల పాటు భక్తులు స్వామి అమ్మవార్లకు సమర్పించిన కానుకలను సిబ్బంది లెక్కించారు. ఆమేరకు ఆలయ హుండీలో భక్తులు లక్షా 37 వేల 734 రూపాయలు నగదును కానుకలుగా సమర్పించినట్లు ఇఒ చైతన్య తెలిపారు. నగదును బ్యాంక్‌లో డిపాజిట్ చేసి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ప్రధాన అర్చకులు కృష్ణమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి-వరికుంటపాడు

గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఎంఎల్ఎ కాకర్ల సురేష్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మండలంలోని కొండాయపాలెం, ఎస్‌సి కాలనీ, ధర్మవరం, కనియంపాడు గ్రామాల్లో టిడిపి మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పల్లె పండుగ కార్యక్రమానికి ఆయన హాజర య్యారు. తొలుత కొండాయపాలెం గ్రామం లో సిమెంట్ రోడ్డు, ఎస్‌సి కాలనీలో సిమెంట్ రోడ్డుకు శంకుస్థాపన చేసి వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించారు. అనంతరం ధర్మవరం గ్రామంలో సిమెంట్ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం

శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎంఎల్ఎ కాకర్ల సురేష్

ఉపాధి హామీ పథకం కింద సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు చేపడు తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో రూ.22కోట్ల 65 లక్షలు పైన నిధులు వచ్చాయన్నారు. అందులో వరికుంటపాడు మండలానికి దాదాపుగా మూడు కోట్లు నిధులు వెచ్చించి పల్లెలు బాగుండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించి సకాలంలో రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా కొడాయపాలెం నుండి పామూరు పల్లె రోడ్డు సరిగా లేదని ఆ ఊరి గ్రామస్తులు ఎంఎల్ఎ దృష్టికి తీసుకురాగా వెంటనే సంబంధిత అధికారులకు ఆ రోడ్డును పరిశీలించి త్వరతగతిన నిర్మాణ పనులు చేపట్టాల న్నారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి నాగేంద్ర, వైస్ ఎంపిపి మధు, చంద్ర వెంకయ్య, ముజ్జే లక్ష్మీనారాయణ, శ్రీకాంత్ యాదవ్, పోక మహేష్, నాదెళ్ల రాజా, పేరం సుధాకర్ రెడ్డి, ఏనుగు వెంకటేశ్వర్లు రెడ్డి, యర్రగూటి మాలకొండరెడ్డి, ఎం.వెంకట్ రెడ్డి, కొండలరావు యాదవ్, జనసేన మండల అధ్యక్షులు నాయబ్ రసూల్, బిజెపి మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి లాబాన్, నూనె ప్రసాద్, కొనిగిపోగు వెంగయ్య, అరోణ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జాగ్రత్తలు పాటించాలి : ఎస్ఐ

ప్రజాశక్తి-దగదర్తి

వర్షాకాలం రాకపోకలు సాగించే వారు, పొలం పనులకు వెళ్లేవారు, పశువుల కాపరులు జాగ్రత్తగా వ్యవహరించాలని ఎస్ఐ జంపాని కుమార్ సూచించారు. మంగళవారం మండలం లోని రోడ్లపై ప్రమాదకరంగా వరద ప్రవహించే ప్రదేశాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రమైన దగదర్తి సమీపంలోని కొత్త కాలువ వాగు, చవటపుత్తేడు, శ్రీరాంపురం మార్గమధ్యంలో ఉన్న పైడేరు ఎస్కేప్ ఛానల్‌లను ప్రమాదకరంగా గుర్తించామని ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రోడ్లపై నీరు పోర్లి ప్రవహిస్తున్న ట్లయితే వేరే మార్గాలలో వెళ్లాలన్నారు. ముఖ్యంగా రైతులు వ్యవసాయ పనులపై వెళ్లేవాళ్ల వాగులు వంకలు దాటేటప్పుడు ప్రమాదకరంగా వరద ప్రభావం ఉన్నట్లయితే వ్యవసాయ పనులను వాయిదా వేసుకోవాలని కోరారు. గ్రామాల సమీపంలో ఉన్న చెరువుల కట్టలు బలహీనంగా ఉండి తెగే అవకాశం

వాగు వద్ద పరిశీలిస్తున్న ఎస్ఐ జంపాని కుమార్

ఉన్నట్లయితే తమకు సమాచారం అందిస్తే తగు చర్యలు చేపడతామన్నారు. అదేవిధంగా పశువుల కాపరులు కూడా వాగులు వంకలో సమీపాలలో కాకుండా వరద ప్రవాహం ఉన్నచోట్లకు దూరంగా ఉండాలని కోరారు. ప్రస్తుత భారీ వర్షాల కారణంగా ఎక్కడైనా ప్రమాదకర పరిస్థితులు తలలెత్తినట్లయితే తమకు సమాచారం అందిస్తే సహాయం చేసేందుకు 24 గంటలు సిద్ధంగా ఉన్నామన్నారు.

మాట్లాడుతున్న కమిషనర్ శ్రావణ్‌కుమార్

పునరావాస కేంద్రాలు ఏర్పాటు

ప్రజాశక్తి-కావలి

కావలి పురపాలక సంఘ పరిధిలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల దృష్ట్యా లోతట్టు ప్రాంతాలైన ముసునూరు వద్ద ఉన్న మర్రిచెట్టు సంఘం మందాటి చెరువు వద్ద నివశిస్తున్న ప్రజలను మర్రిచెట్టు సంఘం వద్ద ఉన్న జెడ్‌పి హైస్కూలు, రామ్మూర్తిపేట మున్సిపల్ స్కూల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలించారు. అదేవిధంగా వైకుంఠపురం వద్ద ఉన్న కావలి చెరువు వద్ద ఉన్న శివరామ సుబ్బయ్య కాలనీ వద్ద ప్రజలను, వైకుంఠపురం ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలించారు. అదేవిధంగా రెండు ప్రాంతాలలో కావలి పురపాలక సంఘ కమిషనరు జి.శ్రావణ్ కుమార్ వారి సిబ్బందితో లోతట్టు ప్రాంతాలను గుర్తించి, ఆ ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించినారు. అదేవిధంగా పునరావాస కేంద్రాల వద్ద ప్రథమ చికిత్స ఏర్పాటు చేశారు. వారికి అవసరమైన ఆహారం, తాగునీరు అందించారు.

పునరావాస కేంద్రాల్లో వసతులు ఏర్పాటు

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని పడమటి కంభంపాడు గ్రామంలోని ఎస్‌సి కాలనీలో వరదనీరు చేరడంతో అక్కడ ప్రజలను గ్రామపంచాయతీ సర్పంచ్ కత్తి లావణ్య, గ్రామ రెవెన్యూ అధికారి అశోక్ ప్రాథమిక పాఠశాలలోని పునరావాస కేంద్రాలకు తరలించారు. ఈ సందర్భంగా ఉదయం టిఫిన్, మధ్యాహ్నం, రాత్రి భోజన సదుపాయాలను సర్పంచ్ ఏర్పాటు చేశారు. గ్రామ రెవెన్యూ అధికారి అశోక్ పునరావాస కేంద్ర ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు తెలుసుకుని ఎప్పటికప్పుడు పరిష్కరించారు. ఆరోగ్య సిబ్బంది వైద్య సేవలను అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పునరావాస కేంద్రాలలో సహాయ ఏర్పాట్లకు సహకరించిన టిడిపి నాయకులు కత్తి పెంచలయ్య, జనసేన మండల అధ్యక్షులు ఉదయగిరి రవి, టిడిపి కార్యకర్తలు ఉదయగిరి సాంబయ్య, మల్లేష్, తిరుపాల్, కత్తి చిన్నయ్య, గ్రామ సర్పంచ్ కత్తి లావణ్య కృతజ్ఞతలు తెలిపారు.

తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-బిట్రగుంట : మండలంలోని సముద్ర తీర ప్రాంత మత్స్యకార ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కావలి రూరల్ సిఐ బి.పాపారావు సూచించారు. తుపాను భారీ వర్షాలు నేపథ్యంలో మంగళవారం బోగోలు మండలంలోని తుపాన్ ప్రభావిత ప్రాంతాలైన ముంగమూరు కల్వర్ట్, గోగులపల్లి, ఏనుగులబావి కల్వర్ట్, జువ్వలదిన్నె, తాటిచెట్లపాలెం, బంగారుపాలెం, ముంగమూరు పలు ప్రాంతాలను సిఐ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుపాను, భారీ వర్షాల నేపథ్యంలో సముద్ర తీర ప్రాంతాల లోతట్టు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించామని తెలిపారు. ప్రజలకు తుపాన్‌పై ముందస్తు జాగ్రత్తలపై అవగాహనా కల్పించి, మత్స్యకారులను సముద్రంలో వేటకు వెళ్లొద్దని సూచించామన్నారు.

తీరప్రాంతంలో పరిశీలిస్తున్న సిబ్బంది

మండలంలోని అన్ని శాఖల అధికారులు 24 గంటలు అందుబాటులో ఉంటారని, తుపాను కారణంగా ఎటువంటి ఆస్తి నష్టం, ప్రాణం నష్టం జరగకుండా ఉండేందుకు ప్రభుత్వం అన్ని విధాల చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఆయనతో బిట్రగుంట ఎస్ఐ కె.బొజ్జ, ఎఎస్ఐ ప్రభాకర్ రెడ్డి, సిబ్బంది, గ్రామస్తులు, మత్స్యకారులున్నారు.

మాట్లాడుతున్న తహశీల్దారు సురేష్

సురక్షిత ప్రాంతాలకు తరలింపు

ప్రజాశక్తి-బిట్రగుంట

భారీ వర్షాలు తుపాను నేపథ్యంలో బోగోలు మండలంలోని లోతట్టు ప్రాంత ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలించామని తహశీల్దార్ సురేష్ బాబు పేర్కొన్నారు. భారీ వర్షాలు, తుపాను నేపథ్యంలో తహశీల్దార్ సురేష్ బాబు మండలంలోని తీర ప్రాంత ప్రజలతో మంగళవారం సందర్శించి అక్కడ ప్రజలతో మాట్లాడారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ తుపాను కారణంగా ఎటువంటి ఆస్తి నష్టం, ప్రాణ నష్టం కలగకుండా చూసుకునేందుకు మండలంలో అధికారులు పనిచేస్తున్నారని, ప్రజలకు అవసరమైన అన్ని సేవలు అందించుకు మండలంలోని అధికారులు సిద్ధంగా ఉన్నారని, అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నామని తెలిపారు. ఆయనతో రెవెన్యూ అధికారి, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

పలుప్రాంతాల్లో అధికారుల పరిశీలన

పరిశీలిస్తున్న డిఎస్‌పి వేణుగోపాల్

ప్రజాశక్తి-సంగం : మండలంలోని వంగళ్లు గ్రామంలోని చెరువు వద్ద కలుజును ఆత్మకూరు డిఎస్‌పి వేణుగోపాల్, సిఐ వేమారెడ్డి పరిశీలించారు. కలుజు వద్ద ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వారికి పలు సూచనలు చేశారు. కలుజు వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఎస్‌పి వేణుగోపాల్ మాట్లాడుతూ సైక్లోన్ నేపథ్యంలో ప్రజలు చెరువులు వాగులు వంకలు వద్దకు వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆత్మకూరు డివిజన్‌లో ఎటువంటి విపత్తునైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. అధికారుల సమన్వయంతో వర్షాలలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నామన్నారు. కార్యక్ర మంలో ఎస్ఐ రాజేష్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగం మండలంలోని అన్నారెడ్డి పాలెం ఎస్‌టి కాలనీలో తహశీల్దార్ సోమ్లా నాయక్ సందర్శించి వర్షాలతో అప్రమత్తంగా ఉండాలని వారికి సూచించారు. భారీ వర్షాల కారణంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వారికి అవగాహన కల్పించారు. మర్రిపాడు గ్రామంలో ఇరిగేషన్ ఎఇ వినయ్‌కుమార్ భారీ వర్షాలు నేపథ్యంలో చెరువును పటిష్ఠం చేసే చర్యలు తీసుకున్నారు. చెరువు ట్యాంకుబండ్‌ను ఇసుక బస్తాలు వేసి మరమ్మతులు చేపట్టారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలను అప్రమత్తం చేశామని తెలిపారు. పలు పాఠశాలల్లో పునరావాస కేంద్రాలను సిద్ధం చేస్తున్నామని తెలిపారు. పెన్నా పరివాహక గ్రామాలైన కోలగట్ల, వీర్ల గుడిపాడు గ్రామాలలో ఇబ్బందులు ఎదురవ్వకుండా బోట్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

సోమశిలలో ఆధార్ సేవలు

ప్రజాశక్తి-అనంతసాగరం

సోమశిలలోని హిల్ కాలనీలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో ఐటిడిఎ ఆధ్వర్యంలో మంగళవారం ఆధార్ సేవలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫోన్ నెంబర్ లింక్, ఆధార్ అప్‌డేట్, చిరునామా, నూతన నమోదు, బయోమెట్రిక్ ప్రజలు వినియోగించుకున్నట్లు కార్యనిర్వాహకులు కుడారి సురేంద్ర తెలిపారు. బుధవారం కూడా ఆధార్ సేవలు కొనసాగుతాయన్నారు.

జనావాసాల మధ్య మద్యం షాపులొద్దు..

ఉదయగిరిలో వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-ఉదయగిరి

జనావాసాల మధ్య మద్యం షాపులు వద్దని ఉదయగిరి జిల్లా ఉద్యమ అధ్యక్షులు డాక్టర్ వేణుగోపాల్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక పట్టణంలోని అన్నపూర్ణ నగర్‌లో నూతన మద్యం షాపు ఏర్పాటుపై ఆ ప్రాంతవాసులతో ఆయన నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అన్నపూర్ణ నగర్‌కు చెందిన 30 కుటుంబాల సభ్యులతో స్థానిక ప్రొహిబిషన్ ఎక్సైజ్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రొవిషన్ ఎక్సైజ్ సిఐ తన్నీరు లక్ష్మణ్ స్వామికి వినతి పత్రం అందజేశారు. అనంతరం డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ జనావాసాల మధ్య మద్యం షాపులతో స్థానిక మహిళలు, విద్యార్థులు అసౌకర్యానికి గురి అవుతారని వాపోయారు. ఈ ప్రాంతంలో వైద్యశాల, బ్యాంక్ తదితర ఉద్యోగస్తుల కుటుంబాలు నివసిస్తున్నారు. ఈ ప్రాంతం మహిళలు ఉద్యోగులు విద్యార్థులు పంచాయతీ బస్టాండుకు పాఠశాలలకు రాకపోకలు సాగించాలంటే ఈ మార్గం ద్వారానే రాకపోకలు సాగించాల్సి వస్తుందన్నారు. గతంలో కూడా ఈ ప్రాంతంలో మద్యం షాపులు ఏర్పాటుపై ఆందోళన ఫిర్యాదులు చేశామని తెలిపారు. స్పందించిన ప్రొఫెషన్ ఎక్సైజ్ సిఐ పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా కమిటీ సభ్యులు రమేష్, స్థానికులు వీరారెడ్డి, వెంగళరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, మాధవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వింజమూరు : ప్రభుత్వ నూతనంగా ఏర్పాటు చేస్తున్న మద్యం షాపులను స్కూళ్లకు, ఆలయాలకు దూరంగా ఏర్పాటు చేయాలని వింజమూరు జన విజ్ఞాన వేదిక మండల శాఖ కోరారు. ప్రభుత్వం విధించిన నిబంధన ప్రకారం బడులకు గుడులకు సంబంధించిన నిబంధనలను పాటించి మహిళలకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ఏర్పాట్లు చేయాలని కోరారు. జన విజ్ఞాన వేదిక ప్రతినిధులు జి.కామాక్షయ్య, చెంచులబాబు యాదవ్ పాల్గొన్నారు.

విద్యుత్ పునరుద్ధరణ

ప్రజాశక్తి-కావలి : పేపాలవారి పాలెం గ్రామంలో రాత్రి కురిసిన భారీ వర్షాలకు విద్యుత్ స్థంభం నేలకొరగి, పేపాల వారిపాలెం, చలంచర్ల, పెద్దవరం గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈ

విషయాన్ని శాసన సభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి దృష్టికి గ్రామ టిడిపి నాయకులు పేపాల కోటేశ్వరరావు, పేపాల రమేష్ తీసుకెళ్ళగా వారి సూచనల మేరకు వెంటనే విద్యుత్ సిబ్బంది స్పందించి, మంగళవారం ఉదయం నుంచి శ్రమించి, విద్యుత్ పునరుద్ధరించారు. సకాలంలో స్పందించి సమస్యని తీర్చిన శాసన సభ్యులకు ఎఇ శ్రీనివాసులురెడ్డికి లైన్‌మెన్ రమేష్‌కు సిబ్బందికి పేపాలవారి పాలెం గ్రామ టిడిపి నాయకులు పేపాల కోటేశ్వరరావు, పేపాల రమేష్ కృతజ్ఞతలు తెలుపారు.

నవ్యశ్రీకి బంగారు పతకం అందజేస్తున్న గవర్నర్

నవ్యశ్రీకి బంగారు పతకం

ప్రజాశక్తి-కావలి

కావలికి చెందిన కచేంరెడ్డి నవ్యశ్రీ తెలంగాణా రాష్ట్ర రాయదుర్గం ఎఫ్.డి.డి.ఐ. కాలేజీలో చదువుతూ "అల్టీ మేట్ ఇండియన్ షూ డిజైన్ ఛాలెంజ్ - 2023-24లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించి, బంగారు పతకం సాధించింది. సోమవారం తెలంగాణా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ శర్మచేతులమీదుగా కళాశాల స్నాతకోత్సవంలో ఆమె బంగారు పతకం అందుకున్నారు. ఈ సందర్భంగా ఎఫ్.డి.డి.ఐ. కాలేజీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రోహిత్ రెడ్డి, ఐ.ఎ.ఎస్, హెచ్.ఒ.డి.అబ్దుల్ రెహమాన్‌లు నవ్యశ్రీని ఘనంగా అభినందించారు.

స్ఫూర్తి ప్రదాత అబ్దుల్ కలాం



ప్రజాశక్తి బిట్రగుంట : భారతదేశానికి స్ఫూర్తి దాత మాజీ రాష్ట్రపతి ఎపిజె అబ్దుల్‌కలాం అని న్యాయవాది ఎపి బిసి అడ్వకేట్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఇర్ల వెంకట రమణయ్య పేర్కొన్నారు. బోగోలు మండలం విశ్వనాథరావు పేట పంచాయతీ ఇబ్రహీంపేట సిపిఎం కార్యాలయం వద్ద ఉన్న ఎపిజె అబ్దుల్ కలాం విగ్రహానికి మంగళవారం న్యాయవాది ఎపి వెంకట అడ్వకేట్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఇర్ల వెంకటరమణయ్య, బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు షేక్ నూరుద్దీన్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటరమణయ్య మాట్లాడుతూ బహుముఖ ప్రజ్ఞాశీలి, రచయిత, మిసైల్ మ్యాన్, గొప్ప శాస్త్రవేత్త, దేశానికి రాష్ట్రపతిగా సేవలందించిన మహనీయులు, భారతరత్న గ్రహీత, డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం 93వ జయంతిని జరుపుకోవడం శుభపరిణామమని తెలిపారు. షేక్ నూరుద్దీన్ మాట్లాడుతూ పేపర్ బాయ్ నుంచి శాస్త్రవేత్త, రాష్ట్రపతి వరకు ఎదిగి పిల్లలకు అత్యంత ఇష్టమైన వ్యక్తిగా కలాం పేరు తెచ్చుకున్నారు. కలలు కనండి వాటిని నిజం చేసుకోండి అంటూ యువతకు ఇచ్చిన సందేశం ఇప్పటికీ ఒక ట్రెండ్ సెట్టర్ అని, భారతరత్న కలాంకు పిల్లలపై ఉన్న ప్రేమను, ఆ ప్రోత్సాహన్ని గుర్తించి ప్రపంచ దేశాలు కలాం పుట్టిన రోజు అక్టోబర్ 15న 'ప్రపంచ విద్యార్థుల దినోత్సవం'గా నిర్వహిస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో దామ నాగరాజు, ప్రసాదు, సుబ్బరాయుడు, యాకోబు, వ్యాపార నాయకులు షేక్ అహ్మద్ భాషా, మెతుకు ఓంశ్రీ, పఠాన్ షకీల్, పెడ్లి రాజేష్, చంద్ర, బీద ఆదినారాయణ, ఏసు పాదం తదితరులు పాల్గొన్నారు.

పజాశక్తి-కావలి : భారత రత్న డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం 93వ జయంతి సందర్భంగా మంగళవారం పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ హాస్పిటల్‌లో ప్రముఖ వైద్య నిపుణులు, మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ప్రభాకర్ నాయుడు గౌరవ అతిథిగా హాజరై పలు స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు షేక్.బాషా ఆధ్వర్యంలో పద్మ విభూషన్ నివాళులర్పించారు. మొదటిగా అబ్దుల్ కలాం చిత్ర పటానికి, పూలమాలను సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. వక్తలు మాట్లాడుతూ దేశాభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో రత్నమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఎంవి. ప్రసాద్ రావు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు, అజిత్ బాబు, ఆపద్బాంధవ సేవా ట్రస్ట్ మధుసూదన్ రావు, సంయుక్తసేవా సంస్థ జి.సురేంద్ర, లోక్‌సత్తా ఎం.మాలకొండారెడ్డి, టైం టు హెల్ప్ నందిపాటి రమేష్, మాజీ కౌన్సిలర్ షేక్.మస్తాన్, విజయభారత్ ట్రస్ట్, వై.కిరణ్ కుమార్, ఎ.శివ, పి.ఆర్.ఒ. ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : బహుముఖ ప్రజ్ఞాశీలి, రచయిత, మిసైల్ మ్యాన్, గొప్ప శాస్త్రవేత్త, దేశానికి రాష్ట్రపతిగా సేవలందించిన మహనీయులు, భారతరత్న గ్రహీత, డాక్టర్ ఎపిజె అబ్దుల్‌కలాం 93వ జయంతి సందర్భంగా కావలి రెడ్‌క్రాస్ సభ్యులు, రక్తకేంద్రం సిబ్బంది స్వచ్ఛందంగా రక్తదానం చేసి ఆ మహానుభావునికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ యోగా కేంద్రం కన్వీనర్ కె.హరినారప రెడ్డి మాట్లాడుతూ పేపర్ బాయ్ నుంచి శాస్త్రవేత్త, రాష్ట్రపతి వరకు ఎదిగి పిల్లలకు అత్యంత ఇష్టమైన వ్యక్తిగా కలాం పేరు తెచ్చుకున్నారని, 'కలలు కనండి.. వాటిని నిజం చేసుకోండి' అంటూ యువతకు ఇచ్చిన సందేశం ఇప్పటికీ స్ఫూర్తిని ఇస్తోందన్నారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన రెడ్‌క్రాస్ సిబ్బంది వి.మధుసూదన్ రెడ్డి, సిహెచ్.వెంకటేశ్వర్లు, డి.వి.పద్మావతి (26వ సారి), ఇండ్ల అనిల్ కుమార్, జూనియర్ రెడ్‌క్రాస్ కోఆర్డినేటర్ పసుపులేటి సాయికుమార్ (20వ సారి), ఇతర రక్తదాతలు ఆర్ మాధవ, జి.శ్రీకాంత్, జి శేషు, ఎమ్‌డి వసీమ్ అక్రమ్, వి.వంశీ, పి ప్రమోద్ లను కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ డి.రవిప్రకాష్, యూత్ రెడ్‌క్రాస్ కోఆర్డినేటర్ పీవీ సాయితేజ అభినందించారు.

In the Court of the Principal Senior Civil Judge: Nellore

I.P.No. 49 / 2024

Kovalam Chandra Mouli - Petitioner

Vs

1.Muthukuru Prasad
2. Nagulapati Chandra Shekar Reddy
3. Venkata Nitish Pokuru
4. Asuram Dewasi Malagi
5. Shaik Jakaria ali
6. Ghevaram Devasi
7. Lalith Devasi
8. Raju Dewasi
9. Habibulla Shaik
10. Kota Ramakrishna
11. Habib Basha
12. Ramanjanayalu Vurimi
13. Thondamanadu Balram Achari
14. Kondam Rajendra
15. Shankarmore Kasiram
16. Ch. V.S.Subramanyam Kumar Alias Sreenivasulu
17. Sumiyan Bengali - Respondents

జనరల్ నోటీసు

పై నెంబరున పిటీషనరు తనని ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుతూ పై తెలిపిన కోర్టులో ఐ.పి.నెం.49/2024ను దాఖలు చేసియున్నందున, సదరు ఐ.పి.పై ఎవ్వరికైనను అక్షేపణలు ఉన్న యెడల **తే18-12-2024దిన ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకో వలసి నదిగా యిందుమూలంగా యావన్మందికి తెలియ జేయడమైనది.

P.V.Sudheer Kumar
P.Riyaz Khan
Sk.Khaleel Basha
పిటీషనరు తరపు అడ్వకేట్స్, నెల్లూరు.
సెల్: **9701923246**

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం: మూడ్రోజులుగా అధికారులు సమన్వయంతో ఎలాగైతే వ్యవహరిస్తున్నారో మరో రెండు రోజులు అదేవిధంగా పనిచేయాలని ఓ ప్రకట నలో కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తెలిపారు. బంగాళా ఖాతంలో ఏర్పడ్డ తుపాన్ ప్రభావం వల్ల మరో రెండు రోజులు భారీ వర్షాలు పడే అవకాశం ఉంది గనుక ప్రజలు అప్రమత్తంగా ఉంటూ జాగ్ర త్తలు పాటించాలని పేర్కొన్నారు. నియోజక వర్గ స్థాయిలో ఆయా మండలాల నాయ కులు, అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు తమకు విషయాలు తెలియజేయాలని వెల్లడిం చారు. ముఖ్యంగా అత్యవసర పరిస్థితుల్లో తప్ప బయటకు రావద్దని ఎటువంటి అవసరాలకైనా నియోజక వర్గ స్థాయిలో ప్రజల అవసరాల నిమిత్తం అందుబాటులో ఉండేందుకు కాల్ సెంటర్ ఏర్పాటు చేశామని 7989974707 నెంబర్ కు ఫోన్ చేయాలని సూచించారు.

వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు

ప్రజాశక్తి-విడవలూరు: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం బలపడడంతో అన్ని శాఖల అధికారులను విడవలూరు తహాశీల్దార్ చంద్రశేఖర్ అప్రమత్తం చేశారు. మండలంలో ఎటువంటి నష్టం జరగకుండా అన్ని శాఖల అధికారులు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు, విఆర్ఒలు గ్రామాల్లో ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఆరోగ్య శాఖను అప్రమత్తం చేశారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భర్తపై ఫిర్యాదు

ప్రజాశక్తి-విడవలూరు: మండల కేంద్రం గిరిజన కాలనీకి చెందిన ఇండ్ల అర్చన ఏడు సంవత్సరాల క్రితం ఊటుకూరు పంచాయతీ శంకర్ నగర్ కాలనీకి చెందిన ఇండ్ల గణేష్ తో వివాహం జరిగిందని మంగళవారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు.బాధితురాలి వివరాలమేరకు..తన భర్త తరచు మద్యం సేవించి మానసికంగా, శారీరకంగా వేధించే వాడని తెలిపారు. గత ఎనిమిది నెలల క్రితం ఇంటి నుండి బయటకు కొట్టి తరిమేశాడు. అప్పటినుండి తన సోదరి వద్దనే ఉంటూ నెల్లూరు దిశా పోలీస్ స్టేషన్లో ఏప్రిల్ నాల్గవ తేదీ ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ సమస్య గ్రామ పెద్దల మధ్య జరిగిన పరిష్కారం కాలేదని ఆవేదన చెందినది.దిశ పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోపోగా తన భర్త మరో పెళ్లికి సిద్ధపడి భర్త గణేష్ సోదరి సాహారంతో పెళ్లిచూపులు కూడా జరిగినవి అంటూ రోదన వ్యక్తం చేసింది.తన జీవితం నాశనం అయిపోతుందని నాభర్త కావాలంటూ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది అయినా ప్రయోజనం లేకపో యిందని కన్నీటితో తెలియజేశారు.జిల్లా ఉన్నత అధికారులైన తమకు న్యాయం చేయాలని కోరారు.

తీర ప్రాంత ప్రజలు అప్రమత్తం

ప్రజాశక్తి-విడవలూరు: మండల పరిధిలోని సముద్రతీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాల మేరకు రామతీర్థం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు ఆవుల వాసు సముద్ర తీర ప్రాంత గ్రామాలను పరిశీలించి ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘ టనలు చోటు చేసుకోకుండా అధికారులను తెలుగుదేశం పార్టీ నాయకులను అప్రమత్తం చేశారు. రైతులకు ఎటువంటి నష్టం జరగకు ండా ముందు జాగ్రత్తలు తీసుకున్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మద్యం షాపును తరలించాల్సిందే..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

నరుకూరు గ్రామంలో కొత్తగా ఏర్పాటు చేయనున్న మద్యం దుకాణాన్ని ఊరికి, జన నివాసాలకు దూరంగా ఏర్పాటు చేసుకోవాలని సిపిఎం మండల కమిటీ డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా మంగళవారం మద్యం షాప్ ఎదురుగా ఆందోళన నిర్వహించింది. సిపిఎం మండల కార్యదర్శి వేగూరు వెంకయ్య, సిఐటియు మండల కార్యదర్శి మారుబోయిన రాజా మండల కమిటీ సభ్యులు పచ్చా మధులు మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా షాపును ఏర్పాటు చేస్తే సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఊరికే దూరంగా ఈ షాపును ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రామ నడిబొడ్డులో ఏర్పాటు చేసిన లిక్కర్ దుకాణం వల్ల పిల్లలు, మహిళలు అనేకమంది ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. మరి ముఖ్యంగా ఆదివారం ఈ దారిలో వెళ్లాలం టే ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నార న్నారు. మందుబాబులు

నినాదాలు చేస్తున్న నాయకులు

దారిలోనే బ్రాందీ సీసాలను పగలగొడు తూ బూతులు మాట్లాడుతూ ఘర్షణలకు దిగుతుండడంతో ప్రాణాలను అర చేతుల్లో పెట్టుకొని పరుగులు తీయాల్సిన దుస్థితి దాపురించిందన్నారు. అంతేకాక పండుగ రోజుల్లో నరకూరు సెంటర్లోని శ్రీ రాజరాజే శ్వరి అమ్మవారి గుడి, సాయిబాబా గుడికి వెళ్లే భక్తులు ఈ దారిలో వెళ్లేందుకు భయపడి ఇంటి దగ్గర ఆగిపో తున్నారని తెలిపారు. కాలేజీ స్టూడెంట్స్ సెంటర్ నుంచి దిగి నడుచుకుంటూ వచ్చే క్రమంలో వాళ్ళ తల్లి దండ్రులని దగ్గర పెట్టుకొని ఆ బ్రాందీ షాపుని దాటు తున్నా రని చెప్పారు. ఈ నేప థ్యంలో ఈ మద్యం షాపుని ఊరికి దూ రంగా ఏర్పాటు చేసుకో వాలని, అలా కాకుండా ఇక్కడే పెట్టాలని ప్ర యత్నిస్తే పెద్ద ఎత్తున ఆం దోళన చేపడుతామని హెచ్చరిం చారు. ఈ కార్య క్రమంలో ఆకుల వెంకటరమణయ్య, సీనయ్య, రమ ణయ్య,రామా బత్తిన నారాయణ, మండల కమిటీ స భ్యులు కాల్తీరెడ్డి రమణమ్మ, గంధం వెంకటేశ్వర్లు, ఈపూరు లక్ష్మయ్య, నాశిన పరుశురామయ్య, గోపి, మారుబోయిన వెంకట శేషయ్య, అన్నం పుట్టయ్య, నాసిన గోపి, అన్నం పరశు రామయ్య, అన్న బత్తిన సీనయ్య, మద్యం దుకాణానికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు.

విత్తనశుద్ధితో నాణ్యమైన పంట

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

విత్తనశుద్ధితో నాణ్యమైన పంట దిగుబడి అవుతుందని వ్యవసాయ సహాయ సంచాలకులు రాజ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని ముంగలదరువు రైతు సేవ కేంద్రంలో "పొలం పిలుస్తుంది" కార్యక్రమం జరిగింది. ఎంఎఒ వీవీ శిరీషరాణీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏడీఏ రాజ్ కుమార్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ రి సాగులో తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులను సాధించే ఉద్దేశంతో ప్రభుత్వం పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవా లంటే రైతులు తప్పని సరిగా విత్తనశుద్ధి చేయాలని సూచించారు. సమాచార హక్కు చట్టం గురించి రై తులకు అవగాహన


మాట్లాడుతున్న వ్యవసాయాధికారి

కల్పించారు రబీకి సమాయత్తమయ్యే రైతులు విత్తనశుద్ధి తప్పక చేసుకోవాలని తెలిపారు. పచ్చిరొట్ట ఎరువుల వినియోగం గురించి, ర సాయన ఎరువుల వాడకం, సేంద్రియ ఎరువుల వాడకం తదితర అంశాలపై రైతులకు అ వగాహన కల్పించారు. కెవికె శాస్త్రవేత్త విజయ్ కుమార్ నాయక్ వరిలో సుడోమోనోస్ వాడకం ఉపయోగం గురించి వివరించారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు అనుషా, కుసుమ. ఏఈఓ నవీన్, వీఎఫ్ఏ రమణమ్మ, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

వైసిపి నేత చేతివాటం..!

-రూ.6 కోట్ల అభివృద్ధి నిధులు మాయం..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ముత్తుకూరు మండలం కృష్ణపట్నం పంచాయతీలో భారీ కుంభకోణం ఒకటి కాస్త ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గత వైసిపి పాలనలో పంచాయతీ అభివృద్ధి కోసం మంజూరైన కోట్లాది రూపాయలు నిధులను స్థానిక వైసిపి నేత చేతివాటం ప్రదర్శించి మాయం చేశారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ దళిత కులానికి చెందిన మహిళ కావడం ఈ నాయకుని అవినీతి అక్ర మాలకు అడ్డూ అదుపు లేకుండా పోయిందని తెలిసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి, పంచాయతీ అభివృద్ధి కోసం విడుదలైన కోట్లాది రూపాయలు దుర్వినియోగమైనట్లు వినికిడి. 2019-2024 (వైసిపి పాలన) కాలం లో పంచాయతీకి వివిధ రూపాల్లో అందిన ఆదాయ వనరులు, పంచాయతీలో జరిగిన అభివృద్ధి ఖర్చుల వివరాలు బట్టబయలు కావడంతో ఈ వైసీపీ అవినీతి చక్రవర్తి గుట్టు కాస్త రట్టయింది. పంచాయతీ అభివృద్ధి కో సం కోట్లాది రూపాయలు మంజూరైతే అందులో కనీసం పది శాతం నిధులు అభివృద్ధికి కేటాయించ లేదని (జరగలేదని) కష్ణపట్నం పంచాయతీ ప్రజలు ఆరోపిస్తున్నారు. కష్ణపట్నం పంచాయతీలో వెలుగులోకి వచ్చిన అవినీతి అక్రమాల గురించి సేకరించిన మేరకు వివరాల్లోకి వెళితే...వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పంచాయతీకి 2020-21లో రాష్ట్ర ప్రభు త్వం నుంచి రూ. 1,90, 098, 2021-22లో రూ. 1,36,204, 202 2-23లో రూ. 2, 04, 004,2023 -24లో రూ. 1,3 8, 505 వంతున 6 లక్షల 68 వేల 811 రూపాయలు విడుదలయ్యాయి. కేంద్ర ప్రభుత్వం నుంచి 2019-20లో రూ. 65,06,2 41, 2020-21లో రూ. 39, 99, 39 7, 2021-22లో రూ. 17, 66, 158, 2022-23లో రూ.10, 58, 354, 2023-24లో రూ. 25,45, 456 వంతున మొత్తం కోటి 58 లక్షల 75 వేల 606 రూపాయలు మంజూరయ్యాయి. ఈ మేరకు వైసిపి ఐదేళ్ల పాలనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అక్షరాల కోటి 65 లక్షల 44 వేల 417 రూపాయలు విడుదలయ్యాయి.

కృష్ణపట్నం పంచాయతీ మంజూరైన కోట్లాది రూపాయల నిధులలో కనీసం రూ.60 లక్షల విలువైన అభివృద్ధి కూడా కనిపించక పోవడంతో నిధులు స్వాహా అయ్యాయని తెలుస్తోంది. టిడిపి అధికారం చేపట్టిన అనంతరం వైసిపి ప్రభుత్వ పాలనలో జరిగిన అవినీతి అక్రమాల నిగ్గు తేలుస్తామని, స్వాహా చేసిన ప్రజాధనాన్ని అక్రమా ర్కుల నుంచి కక్కిస్తామని వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రగల్భాలు పలికిన స్థానిక టీడీపీ నేతలు తీరా టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనం తరం మిన్నకుండి పోవడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్య క్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పంచాయతీ నిధుల స్వాహా పై సర్వేపల్లిని యోజకవర్గం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి జోక్యం చేసుకోవాలని కృష్ణపట్నం ప్రజలు కోరుతున్నారు. కృష్ణపట్నం పంచాయతీకి మంజూరైన కోట్లాది రూపాయల నిధులతో వీధిలైట్లు వేసినట్లు పంచాయతీ కార్యదర్శి వివరణ ఇవ్వడం కొసమెరుపు.

దారి మూసివేస్తున్న దృశ్యం

ఇసుక రీచ్‌కు వెళ్లేదారి మూసివేత

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

భారీ వర్షాలు కారణంగా మండలంలోని మినగల్లు ఇసుక రీచ్‌కు వెళ్లే దారిని కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు మంగళవారం భారీ యంత్రాలతో మూసివేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుపాన్ కారణంగా భారీ వర్షాలు పడే అవకాశం ఉండటంతో పెన్నా నదిలోకి వరద నీరు అధికంగా వచ్చే అవకాశం ఉందన్నారు. గతంలో ఈ కారణంగానే ఇసుక రిచ్‌కు వెళ్లే పొర్లు కట్ట దారిని ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా భారీ యంత్రాలతో మూసి వేశారు.

మాట్లాడుతున్న అధికారి

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

తుపాన్ ప్రభావంతో భారీ వర్షాలు కారణంగా స్థానిక మండలంలోని పెన్నా పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీఓ శ్రీహరి వెల్లడించారు. మండలంలోని కాగుల పాడు, శ్రీరంగరాజపురం గ్రామాలలోని లోతట్టు ప్రాం తాలను మంగళవారం ఆయన పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరో రెండు రోజులు పాటు మన ప్రాంతాలలో భారీ వర్షాలు ఉంటాయని ముప్పు ఉందని దీనిని దృష్టిలో ఉంచుకొని పెన్నా నది పరివాహక ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించారు. గతంలో కూడా పెన్నా నదికి భారీ వరద నీరు రావడంతో ఈ గ్రామాలు తీవ్రంగా నష్టపో యాయని అలాంటి ఘటన మళ్లీ జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. అవస రమైతే స్థానికులను పునరావాస కేంద్రాలకు తరలిం చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట జొన్నవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు ఉన్నారు.

పరిశీలిస్తున్న అధికారులు

మలిదేవి బ్యారేజీ పరిశీలన

ప్రజాశక్తి-విడవలూరు

మండల కేంద్రం జాన్ పేట, మన్మథరావుపేట, చెలికల గ్రామాలకు వెళ్లే మార్గం మలిదేవి బ్రిడ్జిని ఎంపీడీఓ నగేష్ కుమారి ఆర్‌డబ్ల్యుఎస్ అధికారి జగదీష్ మంగళవారం పరిశీలించారు. మలిదేవి కాలువ ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందుల్లేవని తెలియజేశారు. తుపాన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అవస రమైతే అధికారులను సంప్రదిం చాలన్నారు. తద్వారా సమస్య పరిష్కారం చేయడం జరుగుతుందని తెలిపారు. అటు ఇటు రవాణా చేసే వాహనదారులు, రైతులు మలిదేవి కాలువను గమనించి జాగ్రత్తగా ప్రయాణం చేయాలన్నారు.